నోట్స్

# యూనిట్ - 12: పాఠశాల మరియు సమాజం యొక్క భాగస్వామ్య నిర్వహణ విధానాలు

**నిర్మాణం**


12.0 పరిచయం

12.1 అభ్యసనా లక్ష్యాలు

12.2 నిర్వహణ విధానాలు

12.2.1 అర్థం

12.2.2 స్వభావం మరియు పరిధి

12.3 వివిధ రకాల నిర్వహణ విధానాలు

12.3.1 మానవశక్తి అవసరం

12.3.2 ధరలు - లాభం విశ్లేషణ

12.3.3 సమాజం డిమాండ్ (గట్టిగా కోరుకోవడం)

12.3.4 సామాజిక న్యాయం

12.4 పాఠశాల మరియు సమాజ భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి తగిన సంబంధం ఉన్న ప్రతి యొక్క విధానం

12.5 పాఠశాల మరియు సమాజ భాగస్వామ్యం యొక్క నిర్వహణ మరియు వ్యవస్థాపన మరియు భాగస్వామ్యాన్ని పటిష్టం చేసే క్రమము.

12.6 సారాంశం

12.7 సంప్రదింపు గ్రంథాలు

12.8 అభ్యసన కృత్యాలు


## 12.0 పరిచయం

గత అధ్యాయంలో మానవ వనరులు, ఉత్పత్తికి ఒక ముఖ్యమైన కారకం అని చర్చించడం జరిగింది. ఇది మీకు బాగా తెలుసు. విద్యను మరియు శిక్షణను ప్రజలకి అందించడం ద్వారా, ప్రజలు వారియొక్క కుటుంబ, సమూహ, సమాజ మరియు దేశం యొక్క ఆదాయాలను పెద్ద మొత్తంలో పెంచుకోవడం జరుగుతుంది. దీని యొక్క అర్థం విద్య మరియు శిక్షణ ఒక ఖరీదైన యంత్రాంగంగా

పరిగణించబడుతుంది. విద్య మరియు శిక్షణలో ఎవరైతే పెట్టుబడి పెడుతున్నారో వారు దాని నుండి తిరిగి లాభాన్ని ఆశిస్తున్నారు. ప్రస్తుత అధ్యాయంలో పాఠశాల విద్య ఒక యంత్రాంగంగా ఎలా ఉంది, వాటి నిర్వహణ సమాజానికి ఎంత దగ్గరగా ఉండగలదు అనే విషయాలను చర్చిస్తారు. పాఠశాల సమాజం యొక్క యంత్రాంగం మారినప్పటి నుండి సమాజం మరియు పాఠశాల యొక్క భాగస్వామ్యాన్ని పటిష్టం చేయవలసిన అవసరం వచ్చింది. విద్య మరియు శిక్షణ కేవలం ఆర్థిక విలువను మాత్రమే కలిగిలేవు, సామాజిక మరియు సాంస్కృతిక విలువలను కూడా కలిగి ఉన్నాయి.

## 12.1 అభ్యసనా లక్ష్యాలు

మీరు ఈ అధ్యాయమును అభ్యసనం చేసిన తరువాత, ఈ క్రింది విషయాలపై సామర్థ్యాలను కలిగి ఉంటారు.

- పాఠశాల మరియు సమాజం యొక్క భాగస్వామ్య నిర్వహణ అనే భావనను వివరించడం.
- నిర్వహణ విధానాల రకాల వర్గీకరణ, అవి

  (ఎ) మానవశక్తి అవసరం

  (బి) ధరలు – లాభాల విశ్లేషణ

  (సి) సమాజ డిమాండ్ (గట్టిగా కోరుకోవడం)

  (డి) సామాజిక న్యాయం.
- పాఠశాల మరియు సమాజానికి సంబంధము ఉన్న ప్రతి యొక్క విధానం గురించి చర్చించడం.
- పాఠశాల మరియు సమాజం మధ్య ఉన్న సంబంధాన్ని పటిష్టం చేసే విధానం గురించి వివరణ ఇవ్వడం.

## 12.2 నిర్వహణ విధానాలు

### 12.2.1 అర్థం

దేశ జనాభాలో 18 నుండి 65 సంవత్సరాల వయసు ఉన్న వారిని దేశం యొక్క మానవశక్తిగా పరిగణించడం జరుగుతుంది. అక్షరాస్య మానవశక్తి అనేది ఒక ఆస్తి. ఒకసారి ఆలోచించండి, చైనా, జపాన్, అమెరికా, జర్మని మరియు ఇతర దేశాలు పరిమాణంలో చిన్నవా లేక పెద్దవా, ఈ దేశాలు నూతన సాంకేతికతను ఉపయోగించుకొని సంపదను సృష్టించుకుంటున్నాయి. భారతదేశంలో ఎలా ఉందంటే మీరు చూడండి. 6 నుండి 14 సంవత్సరముల లోపు వయసున్న పిల్లలను పాఠశాలలకు పంపించమని సర్వశిక్షా అభియాన్ ద్వారా ప్రచారం చేయడం జరుగుతుంది. పిల్లలను విద్యావంతులను చేయడానికి మీరు ప్రతిఒక్కరు మీ యొక్క విధిని నిబద్ధతలతో నిర్వహించి వారికి బోధించి, వారిని అక్షరాస్యులను చేయాలి. ఆ విధంగా వారు వారి తరువాత జీవితంలో విద్యను పొంది, మరియు

కొంత వృత్తిపరమైన శిక్షణను ఆర్జించి వారి స్థాయిని మెరుగుపరుచుకొని, వారి సంపాదనను పెంచుకుంటారు. మీ రాష్ట్రంలో ఉన్న శిక్షణ సౌకర్యాల గురించి ఆలోచించండి? ఇది గతకొన్ని సంవత్సరాలుగా విస్తరించబడలేదు.

ఒకసారి మీ నాన్నగారి యొక్క, మీ తాతగారి యొక్క లేదా మీ చుట్టు ఉన్న గ్రామ సమాజం యొక్క విద్యాస్థితిని గురించి ఆలోచించండి? పరిస్థితులు మారాయి. విద్య విస్తరించబడుతుంది. ఎవరైతే ప్రాథమిక విద్యను పూర్తి చేస్తున్నారో వారు ప్రాథమికోన్నత స్థాయికి, ప్రాథమికోన్నత స్థాయి నుండి సెకండరీ స్థాయికి, సెకండరీ స్థాయి నుండి ఉన్నత సెకండరీ స్థాయికి చేరుకుంటున్నారు. ఈ విధంగా వారు విద్య అనే నిచ్చెనను ఒక్కొక్క మెట్టుగా ఎక్కడం జరుగుతుంది. మానవ శక్తిని విద్యావంతులుగా చేయడం కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఇందులో ప్రభుత్వాల మరియు ప్రైవేట్ సంస్థల యొక్క ప్రమేయం రోజురోజుకు పెరుగుతుంది. ఇది కేవలం కోరదగినది మాత్రమే కాదు, అవసరం కూడా. విద్య అనేది జీవితం మొత్తం నేర్చుకొనే అంశంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే రోజురోజుకు కొత్త జ్ఞానం, కొత్త నైపుణ్యాలు వచ్చి చేరతాయి. ప్రస్తుతం సాంకేతిక విద్య అవసరం పెరుగుతుంది. కంప్యూటర్ విద్య దూరంగా ఉన్న నగరాలకు, పట్టణాలకు చేరుకుంటుంది. ఎందుకు ఈ విద్య మరియు శిక్షణ? ఇది చాలా సామాన్య విషయం, ఎవరైతే శిక్షణను మరియు విద్యను కలిగి ఉంటారో వారి ఆదాయం ఎక్కువగా ఉంటుంది. ఈ విద్య, శిక్షణలేని వారి ఆదాయం తక్కువగా ఉంటుంది.

క్లుప్తంగా, ప్రస్తుత ప్రపంచంలో కుటుంబ దృక్పథము, సమాజ దృక్పథముతో ప్రభుత్వ దృక్పథములు మారినవి అని మనం చెప్పగలం. ఈ అన్నిరకాల ఏజెన్సీల ఆలోచన ఒక్కటే, అది ఏంటంటే అవకాశాలను సృష్టించుకునేందుకు విద్య మరియు శిక్షణ సదుపాయాలను ప్రతి సందు, ప్రతి మూలకు అందించాలి. పెరిగిన పోటీతత్వం, ఉత్పత్తిలో వచ్చిన కొత్త పద్ధతులు, విజ్ఞానశాస్త్రాన్ని, సాంకేతిక శాస్త్రాన్ని ఉపయోగిస్తున్న తీరు, కుటుంబంలో నాణ్యమైన జీవితాన్ని గడపాలనే కోరిక మొదలయిన అంశాలు కుటుంబంలో పనిచేస్తున్న ప్రతి యొక్క కుటుంబ సభ్యుడు ఈ విద్యను మరియు శిక్షణను తీసుకోవలసిన అవసరాన్ని తెలుసుకుంటున్నాడు. విద్య మరియు శిక్షణ లేని భవిష్యత్ అనిశ్చితంగా (నమ్మదగనిదిగా) మరియు నిస్సారంగా ఉంటుంది. ఇప్పుడు ఒక ప్రశ్న తలెత్తింది, విస్తరిస్తున్న విద్య మరియు శిక్షణ యొక్క పాత్ర నిర్వహణ ఎలా చేయాలి? మరియు దాని విస్తరణ నిర్వహణ ఎలా? ఆర్థికవేత్తలు, మానవ శక్తి నిపుణులు వారి యొక్క పరిశోధనల ద్వారా రూపొందించి సిఫారసు చేసిన మానవశక్తి విధానాలను, విద్యా ప్రణాళికల కొరకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ విధానాలను, ఎక్కువ సాంకేతిక అంశాలను వివరణలోనికి తీసుకురాకుండ చర్చించుకుందాం.

### 12.2.2 స్వభావము మరియు పరిధి

1960లో షుల్ట్ (Schultz) (1960) "మానవ మూలధన సిద్ధాంత విధానం" అని పిలువబడే ఒక ఆలోచనతో బయటకు రావడం జరిగింది. ఈ విధానంలోని ముఖ్యమైన పాయింట్లను క్రింద పేర్కొనడం జరిగింది.

1. అభ్యసన ఫలితాల ప్రక్రియలో ఉత్పాదక వనరు యొక్క ఒక నూతన రూపంను "మానవ మూలధనం" అంటారు.

2. విద్యపైన చేసే ఖర్చు ఒక పెట్టుబడి, ఇది మరింత మూలధనాన్ని తిరిగి నిర్మించడానికి దారితీస్తుంది (తీసింది). ఈ నిర్మాణం "మానవ మూలధనం" మరియు "భౌతిక మూలధనం" రెండింటి యొక్క నిర్మాణంలో జరిగింది.

3. అభ్యసన ప్రక్రియను, ఒక పరిశ్రమలోని ఉత్పత్తి ప్రక్రియతో పోల్చవచ్చును.

4. విద్య మరియు శిక్షణలో తేడాల వలన వేతనం (కూలీ)లో కూడా తేడాలు ఉంటాయి. ఇది ఎందువలన వస్తుంది అంటే, ఉపాంత ఉత్పాదన మరియు కార్మికుల సామర్థ్యాల వలన వస్తుంది. ఉపాంత ఉత్పాదన అంటే అర్థం అదనపు విద్య మరియు శిక్షణ వలన అదనపు ఉత్పత్తిని పొందడం.

ఏది ఏమైనప్పటికి విద్య మరియు శిక్షణ కొరకు ప్రైవేట్ డిమాండ్ (కుటుంబ డిమాండ్) ఏర్పడడానికి క్రింది పరిగణనలపై కూడా ఆధారపడి ఉంటుంది.

- స్వచ్ఛంద విద్య యొక్క రుసుము/ఫీజులలో వచ్చే మార్పులు.
- విద్య కొరకు వ్యక్తిగతంగా కుటుంబాల యొక్క ప్రాధాన్యతలు.
- ఇంటి యొక్క రాబడి, కుటుంబం యొక్క రాబడి అధికంగా ఉన్నప్పుడు, వారు విద్యపై ఎక్కువ మొత్తంలో ఖర్చుపెట్టే సామర్థ్యం కలిగి ఉంటారు.
- వివిధ రకాల పెట్టుబడి అవకాశాల నుండి రాబడిని తిరిగి ఆశించడం.

నిజ జీవితంలో కుటుంబాల పరిస్థితుల వలన మరియు మార్కెట్‌ల వలన మానవశక్తి విధానాలు, "మానవ మూలధనం" యొక్క నమూనా తరువాత విమర్శలకు గురికావడం జరిగింది.

పరిశోధన ఏం తెలియజేసింది అంటే, కుటుంబ ఆదాయం మరియు సంపద పంపిణీలు, దేశంలోని విద్య మరియు శిక్షణలతో పంపిణీ వెల్లడం లేదు. ఆదాయ వనరులు మరియు శిక్షణ పొందడం వలన తిరిగి వచ్చే ఆదాయం విద్య మరియు శిక్షణతో సంబంధం లేకుండా ఉంది. సమాజంలో సంపద యొక్క పంపిణీలో ఇతర కారకాల యొక్క మరియు ఒత్తిడిల యొక్క ప్రభావం కూడా ఉంటుంది. లేకపోతే ఒక కుటుంబం యొక్క ఆర్థికస్థితి ఎక్కువ లేదా తక్కువగా ఉండవచ్చు. విద్య మరియు శిక్షణలో ఒకేరకమైన స్థాయి ఉన్న రెండు కుటుంబాల యొక్క ఆర్థికస్థాయి ఎక్కువ లేదా తక్కువ ఉండవచ్చు. దేశంలోని సంపద పంపిణీలోని వ్యత్యాసాలను సృష్టించడానికి ఇతర వత్తిళ్ళు పనిచేస్తున్నాయనేది ఉనికిలో ఉంది. ఈ వత్తిళ్ళు సమాజం యొక్క స్వభావం వలన కానీ లేదా రాజకీయ వత్తిళ్ళ వలన కానీ అయి ఉండవచ్చు.

ఒక దేశం యొక్క ఆర్థిక నిర్మాణం ఆదేశంలో ఉండే సమాజ స్వభావం యొక్క వత్తిళ్ళు లేదా రాజకీయ వత్తిళ్ళ వల్ల జరుగుతుంది. ఈ విషయాన్ని కొంతమంది ఆర్థికవేత్తలు గమనించారు. తూరో

(1972) ప్రకారం ఒక దేశం యొక్క ఆర్థిక పంపిణీ, ఆ దేశంలో కల్పించబడుతున్న ఉద్యోగ అవకాశాల చేత నిర్ణయించబడుతుంది. అంతేకానీ ఆదేశంలో ఇవ్వబడిన విద్యా శిక్షణతో పంపిణీ ఆధారపడదు. ఉద్యోగ అవకాశాలు దేశంలో ఉద్యోగులకు మరియు శ్రమకు ఎంత డిమాండ్ ఉందో సూచిస్తాయి. కూలీ వరసలు అనేవి కూలీలకు కొంత విద్యను మరియు శిక్షణను ఇచ్చి వారిని సరఫర చేయడాన్ని సూచిస్తుంది. అయితే ఉద్యోగ అవకాశాలు అనేవి విద్య మరియు శిక్షణ వలన, శిక్షణ మరియు విద్యలలోని రకాల వలన స్థాయిల వలన కల్పించడం జరుగుతుంది. దీని ప్రకారం ఉద్యోగాల పంపిణి మూడు కారణాలచే నియంత్రించబడుతుంది.

1. సాంకేతిక పురోగతి లక్షణాల మీద
2. వేతన నిర్ణయం అనేది వర్తక సంఘంలో బేరమాడే శక్తి అంశంచేత నియంత్రించ బడుతుంది.
3. శిక్షణ యొక్క ధర అనేది ఉద్యోగులు మరియు యాజమాన్యాల మధ్య పంపిణీ జరుగుతుంది.

తూరో యొక్క సూచన ప్రకారం సూచించబడిన ప్రభుత్వం యొక్క ఉద్దేశ్య పూర్వక వేతన విధానం చేత, ఉద్యోగాల యొక్క నిర్మాణం మరియు సృష్టికరణలను మార్చడం చేత, ఇది ఒక విజయ వంతమైన పరికరంగా పనిచేసి రాబడుల్లోని వ్యత్యాసాలను తగ్గించింది. దానికంటే ముందు, కూలీల సరఫరాలో, ఎవరైతే ఉద్యోగం కోసం మార్కెట్‌లో వేచి చూస్తున్నారో వారికి కొంత స్థాయిలో మరియు అనుకూలమైన విద్యను మరియు శిక్షణను అందించడం జరిగింది.

అయితే మానవశక్తి నిర్వహణ విధానాలు దేశంలో చాలా కీలకమైనవి. కీలకమైన అంశాలు అయిన దేశం యొక్క ఆర్థిక నిర్మాణం, ఉద్యోగ సృష్టీకరణలు, సాంకేతికత అభివృద్ధి, వర్తక సంఘాల పాత్ర, విద్య మరియు శిక్షణల యొక్క నియమాల ప్రకారం ఉద్యోగ సృష్టీకరణకు మరియు అవసరమైన నైపుణ్యాలలో శిక్షణ ఇచ్చేలా చూడటం, కార్మిక చట్టాలు మరియు కూలీలు, ప్రజా ఆరోగ్యం మరియు భద్రతలపై పెట్టుబడులు మరియు కార్మికులను ఎక్కువగా సరఫర చేయడం వంటి అనేక అంశాలను రోజు ఖచ్చితంగా గమనిస్తూ ఉండాలి. ఉద్యోగ అవకాశాలకు తగినట్లుగా, సరఫరా మరియు డిమాండ్‌లను నియంత్రించుకుంటు, ఎక్కువ మొత్తంలో వృత్తిపరమైన మరియు సాంకేతిక జ్ఞానం కలిగిన మానవ వనరుల నిర్వహణకు ఈ అంశాలు చాలా ఉపయోగపడతాయి. కూలీలను ఎక్కువ మొత్తంలో సరఫర చేయడం వలన, వృత్తిలోకి ప్రవేసించడానికి, కావలసిన అర్హతలను నవీకరించు కోవలసి వస్తుంది. దీనివలన కూలీల సరఫరాకు మరియు డిమాండ్‌కు మధ్య అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది నిజంగా సాధ్యమవుతుంది, ఒక వ్యక్తి ఉత్తమ మరియు ఎక్కువ విద్యా అర్హతలలో మరియు శిక్షణలో, ఇంకో వ్యక్తి చిన్న ఉద్యోగం కోసం లేదా తక్కువ ఉద్యోగం కోసం, వేచి చూస్తున్న వ్యక్తితో పోటీపడవలసి రావచ్చు. ఈ రకమైన పరిస్థితులు, మార్కెట్‌లో విద్య మరియు వృత్తిపరమైన శిక్షణలో తప్పుడు పెట్టుబడులకు సంకేతాలు ఇస్తున్నాయి. ఇది ఇలా జరగకూడదు.

ముగింపులో విద్య మరియు శిక్షణలు మనం ఆశించినంత సంపాదనను ఇవ్వకపోవచ్చుగానీ, ఇది ఎట్టి పరిస్థితులలో వృధా ఖర్చు మాత్రం కాదు. ఇప్పటికి విద్యావంతుడైన వ్యక్తి ఆ కుటుంబానికి

ఒక ఆస్తిలాగా భావించడం జరుగుతుంది. ఆ వ్యక్తి కుటుంబానికి మరియు సమాజానికి పెద్దగా ఉంటాడు. ప్రస్తుతం మీరు ఎలాంటి పరిస్థితిలో ఉన్నారా? ఈ క్రింద ఇవ్వబడిన కృత్యము / ప్రాజెక్టు ద్వారా తెలుసుకోండి.

**కృత్యము - 1**

1. మీ ప్రాంతంలో ఉన్న 10 నుండి 15 కుటుంబాలను తీసుకొని, ఆ కుటుంబాలలో పనిచేస్తున్న వ్యక్తుల యొక్క వృత్తి, విద్యాస్థితిని తెలుసుకోండి. విద్యాస్థితి ఖచ్చితంగా రెండు రకాలుగా చూడాలి. (1) సాధారణ విద్య (2) శిక్షణ
2. విద్యార్హతలలోని భేదాల వలన ఆదాయంలో తేడాలను, సంబంధాలను, మీరు ఎప్పుడైన గమనించారా! ఒకవేళ గమనించి ఉంటే, ఎందుకు ఆదాయాలలో వ్యత్యాసాలు ఉన్నాయో కారణాలను రాయండి.

కుటుంబ ఆదాయంలో భేదాలు రావడానికి విద్య మరియు స్థాయి మరియు శిక్షణలలో రకాలు లేదా ఇతర కారకాలు కారణమా?

**కుటుంబంలో పనిచేస్తున్న సభ్యుల యొక్క ఆదాయం, వృత్తిస్థితి, మరియు విద్యాస్థితుల పైన ప్రాజెక్ట్**

| క్రమ సంఖ్య కుటుంబం | కుటుంబంలో పనిచేసే సభ్యుల సంఖ్య | పనిచేసే సభ్యుల వయస్సు (సంవత్స రాలలో) | పనిచేసే సభ్యుల విద్యాస్థితి | శిక్షణ | పనిచేసే సభ్యుల యొక్క వృత్తి లేదా వ్యాపారం | పనిచేసే సభ్యుల యొక్క సంవత్సర ఆదాయం |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| కుటుంబం 1 | 1<br>2<br>3<br>4 | | | | | |
| కుటుంబం 2 | 1<br>2<br>3<br>4 | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| కుటుంబం 3 | 1 | | | | | |
| | 2 | | | | | |
| | 3 | | | | | |
| | 4 | | | | | |
| కుటుంబం 4 | 1 | | | | | |
| | 2 | | | | | |
| | 3 | | | | | |
| | 4 | | | | | |

**గమనిక :**

1. మీకు స్థానికంగా ఉన్న సమూహం మొత్తంలో నుండి 10 నుండి 15 కుటుంబాలను మీకు సౌకర్యం ఉన్నట్లుగా అద్యయనం చేయండి. ప్రస్తుత షీట్ నిలువు వరసలను మాత్రమే కలిగి ఉంది. మీరు ఈ వరుసలను కుటుంబాల సంఖ్య ఆధారంగా పెంచుకోవచ్చు.

2. పనిచేస్తున్న కుటుంబ సభ్యుల యొక్క రాబడి సమాచారాన్ని గ్రహించండి. (నిలువ వరుస-2)

3. విద్య అంటే అర్థం

   (1) నిరక్షరాస్యులు

   (2) పూర్వ ప్రాథమిక పాస్

   (3) ప్రాథమిక పాస్

   (4) సెకండరీ పాస్ (9వ & 10వ)

   (5) ఉన్నత సెంకడరి పాస్ (11-12)

   (6) డిగ్రీపాస్ (Graduate)

   (7) పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు అంతకన్నా ఎక్కువ (నిలువు-4)

శిక్షణ అంటే అర్థం సాంకేతిక విద్య లేదా వృత్తి విద్య, ఉదాహరణకు, యంత్రకారుడు (Mechanic), డ్రాఫ్ట్స్ మాన్, పట్వారి, విద్యుత్ కార్మికుడు, ప్లంబర్, ఉపాధ్యాయుడు, పర్యవేక్షకుడు, ఔషధి, వైద్యుడు, నర్సు మొదలైనవి. (నిలువు వరుస-6), శిక్షణ అర్హతలు శిక్షణలోని స్థాయిలను బట్టి రాయాలి.

నోట్స్

(1) సర్టిఫికేట్ కోర్సు

(2) డిప్లొమా కోర్సు

(3) డిగ్రీ కోర్సు మొదలైనవి (నిలువు వరుస-5)

**సమాచారాన్ని స్వీకరించిన దాని నుండి రాయండి.**

1. నిరక్షరాస్యుల కన్నా అక్షరాస్యులు మరియు విద్యావంతులు ఎక్కువగా సంపాదిస్తున్నారా?
2. ఉన్నత విద్యను అభ్యసించిన పనిచేసే సభ్యులు యొక్క రాబడి ఎక్కువగా ఉందా? (నిలువు వరుస-4)
3. వృత్తి విద్య వలన పనిచేస్తున్న సభ్యుల యొక్క ఆదాయం ఎక్కువగా ఉందా?

   (శిక్షణ) సభ్యుల యొక్క సంవత్సర ఆదాయాలను కాలమ్-5తో పోల్చిచూడండి?
4. పనిచేస్తున్న సభ్యుల యొక్క ఏ వృత్తి లేదా వ్యాపారం నుండి ఎక్కువ మొత్తంలో రాబడి వస్తుంది.
5. పనిచేస్తున్న సభ్యుల యొక్క రాబడి వారియొక్క వయస్సుతోపాటు పెరుగుతుందా?

## 12.3 వివిధ రకాల నిర్వహణ విధానాలు

విద్యా ప్రణాళిక ప్రకారం నాలుగు రకాల విధానాలు ఇక్కడ ఉన్నాయి. ఈ సిద్ధాంత సూత్రాలను సాహిత్యంలో కనుగొన్న పరిభాషలో వివరించడానికి మీరు కూడా అనుమతిస్తారు.

### 12.3.1 మానవశక్తి అవసరము

ఈ విధానం ప్రకారం విద్యా ప్రణాళికలు అనేవి మానవశక్తి వనరులు దేశానికి ఎంతవరకు, ఏవిధంగా అవసరం లేదా మొత్తం ఆర్థిక వ్యవస్థను మనస్సులో పెట్టుకొని తయారు చేయబడతాయి. అయితే వస్తువులను మరియు సేవలను ఉత్పత్తి చేసేటప్పుడు, ఉత్పత్తి పనులను చేరుకోడానికి లేదా పూర్తి చేయడానికి కూలీల అవసరం ఉంటుంది. దీనికి సాధారణ విద్య మరియు ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం అవుతాయి. ఉత్పత్తి ప్రక్రియ సాదారణంగా ఉన్నప్పుడు, విద్య మరియు నైపుణ్యాలు సాధారణంగా ఉన్నవే అవసరం అవుతాయి. ఎప్పుడైతే ఉత్పత్తి ప్రక్రియ సంక్లిష్టంగా ఉంటుందో అప్పుడు, ఉన్నత స్థాయి సాధారణ విద్య మరియు ప్రత్యేక శిక్షణలో కూడుకున్న నైపుణ్యాలు అవసరం అవుతాయి. ఉదాహరణకు కంప్యూటర్ పరిశ్రమలలోని హార్డువేరు భాగాల ఉత్పత్తికి, చరవాణి (మొబైల్ ఫోన్స్) లేదా, మందుల తయారీలో పాల్గొనే వ్యక్తుల్లో కేవలం మంచిస్థాయి సాధారణ విద్య మాత్రమే ఉంటే సరిపోదు, వారికి ప్రత్యేకమైన శిక్షణ ద్వారా సంప్రాప్తించిన నైపుణ్యాలు కూడా అవసరం అవుతాయి. విద్యా ప్రణాళికల తయారీదారులు వారియొక్క ప్రత్యేకమైన జ్ఞానాన్ని మరియు నిపుణతను ఉపయోగించుకొని, వివిధ రంగాలలో ఆర్థిక వ్యవస్థలను దృష్టిలో పెట్టుకొని మానవశక్తి వనరులపై

పనిచేయడం జరుగుతుంది. ముందు చెప్పినట్లుగా ప్రస్తుత ప్రపంచం ఎక్కువగా సాంకేతిక మరియు పోటీతత్వం మీదా ఆధారపడి ఉంది. దేశంలో పనిచేస్తున్న ప్రజలయొక్క సాధారణ విద్యాస్థాయి, మరియు వృత్తిపరమైన స్థాయిలు సంపదను సృష్టించడానికి మరియు ఎక్కువ ఉత్పత్తిని చేయడానికి అవసరమైనవిగా మానవశక్తి వనరులు ఉండాలి. దేశంలో ఉన్న యువతకు వారి ముందు ఉన్న సవాళ్ళను ఛేదించే విధంగా వారికి విద్యను మరియు శిక్షణను అందించాలి. అందువలన మానవశక్తి వనరుల విధానం, శిక్షణ మరియు విద్యలతో సంబంధాన్ని ఏర్పరచుకున్నారు. దీనివలన వివిధ రకాల స్థాయిలు మరియు వృత్తులు దేశంలో ఉన్నాయి.

## 12.3.2 ధరలు – ప్రయోజనం (లాభం) విశ్లేషణ

ఉద్యోగంపై ఇస్తున్న శిక్షణలాగే, అదనపు పాఠశాల సంవత్సరములు పెరుగుతున్న లాభాలపై అవగాహన కల్పిస్తున్నాయి. దీనితోపాటు నైపుణ్యాలను మరియు అర్థం చేసుకోవడం, సమాజాన్ని మరియు వ్యక్తిగతంగా రెండు విషయాలలో ప్రత్యేకమైన నైపుణ్యాలను ఒక మంచి పద్ధతిలో పొందుతున్నాయనే ఆశ కలిగిస్తున్నాయి. ఇదంతా ఒక భావన మాత్రమే. పూర్వకాలంలో విద్యను ఖాళీ సమయంలో నేర్చుకొనే ఒక కృత్యముగా భావించేవారు. ఇప్పుడు విద్యను అభ్యసించడం అనేది ఉత్పత్తిపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నారు. వేగవంతమైన విస్తరణ, అప్‌గ్రేడింగ్, మరియు భిన్నమైన మానవశక్తి అవసరాలు, ఆర్థిక వ్యవస్థలోకి సాంకేతికతలో వచ్చిన కొత్తదనం విద్య డిమాండ్‌పై వత్తిడికి తీసుకువచ్చాయి.

### ధరలు – ప్రయోజనాలు (లాభాలు) యొక్క భావన

ఒక నిర్దిష్ట సేవ లేదా మంచి మరొక సేవ మరియు మంచిని ఖర్చుతో ఉత్పత్తి చేస్తుంది. ప్రత్యామ్నాయ ఎంపిక కాబట్టి ప్రత్యామ్నాయాన్ని సాధించడానికి ప్రత్యామ్నాయ ఎంపిక బలి అవ్వాలి. కుటుంబాలు వారి పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నాయి. వీరు ఫీజులు (రుసుములు) మరియు పన్నులు కడుతున్నారు. వీరు చదువును కొనేవారు. వీరు వీరి పిల్లలను పాఠశాలకు పంపించడం చేత వీరి యొక్క కుటుంబ సభ్యుల ఆదాయాన్ని కోల్పోతున్నారు. ఇందులో మొదటి ఖర్చు కుటుంబాలకు ప్రత్యక్ష ఖర్చు మరియు తరువాతి ఖర్చును "అవకాశ ఖర్చు"గా పిలుస్తారు. విద్యాస్థాపన యొక్క ఖర్చు జీతాలు, ఆదరణ మరియు నిర్వహణ ఖర్చులు, సామాను సరఫరా, తరుగుదల మొదలైన వాటి కొరకు, ఇవన్ని సమాజానికి మళ్ళీ వనరులు ఖర్చు. విద్యను అందించడంలో పెట్టే పెట్టుబడి, మరెక్కడైన పెట్టుబడి పెట్టేల చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. ప్రభుత్వాలు వ్యక్తిగత విద్యను తక్కువ ఖర్చుతో అందించడంలో సహాయం చేస్తాయి. అయితే విద్యాసంస్థలను నడిపించడానికి ప్రభుత్వాలు పెట్టే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. దీని అర్థము ఎవరైతే విద్యను తీసుకుంటున్నారో వారంతా నిజంగా చెల్లిస్తున్న వారు కాదు. పన్నుల లెవీ ద్వారా వేరేవారు వారికోసం చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఉచిత మరియు నిర్బంధ సార్వత్రిక ప్రాథమిక విద్య (తరగతులు 1 నుండి 8 వరకు) ప్రభుత్వ పాఠశాలల్లో అందించబడుతుంది. ఇక్కడ విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారు. ఇక్కడ అయ్యే ఖర్చు అంతా

ప్రభుత్వమే భరిస్తుంది. ప్రయోజనాలను (లాభాలను) రెండు మార్గాలలో పరిగణించవచ్చు.

1. ఆర్థిక లేదా ద్రవ్య ప్రయోజనాలు

2. ఆర్థికం కానీ లేదా ద్రవ్యం కాని ప్రయోజనాలు.

ఆర్థిక ప్రయోజనాలకు ఉదాహరణ – తాను పనిచేస్తున్న కాలంలో సంపాదించే మొత్తం ఆర్థికం కానీ ప్రయోజనాలు పరీక్ష ప్రయోజనాలుగా పరిగణించబడతాయి. అవి.

- మంచి పౌరసత్వ విలువలు
- పని సంస్కృతిని జ్ఞానాన్ని, నైపుణ్యాలను, ప్రవర్తనను కలిగి ఉండటం వలన విద్య ప్రయోజనాలకు అదనంగా వ్యక్తిగతంగా, సామాజికంగా, మానవశక్తి ప్రయోజనం పొందుతుంది.
- ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనాల ద్వారా జాతీయ ఆదాయం పెరుగుతుంది. చదువుకున్న సాధారణ విద్యావంతుడైన మరియు శిక్షణ తీసుకున్న వ్యక్తి యొక్క ఉత్పత్తి సామర్థ్యం నిరక్షరాస్యుడు లేదా శిక్షణ తీసుకొన్న వ్యక్తి యొక్క ఉత్పత్తికంటే అధికంగా ఉంటుంది. వ్యక్తి చేత లేదా సమాజం చేత విద్యకు డిమాండ్ ఏర్పడటం అనేది పెద్ద మొత్తంలో "ధరలు – ప్రయోజనాలు (లాభాలు) అనే సూత్రం"పై ఆధారపడి ఉంటుంది. భారతదేశ రాజ్యాంగంలో మీరు చూడండి. విద్య ఎలా విస్తరించబడుతుందా అంటే విద్యాసంస్థలు, పాఠశాలలు మరియు కళాశాలలు ఎలా ఏర్పాటు చేస్తున్నారో మీరు చూస్తున్నారు.

## 12.3.3 సమాజం డిమాండ్

విద్యకు సమాజపరంగా డిమాండ్ ఏర్పడటం అనేది ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందడం వలన జరుగుతుంది. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వలన జీవన ప్రమాణాలను పెంచుకోవడం మరియు జీవితం యొక్క నవ్యతను పెంచుకోవడం అనేవి ప్రతి దేశంలో తలెత్తుతాయి. జీవన ప్రమాణాలు పెంచుకోవడం, సమాజం యొక్క ఆశలు, సామాజిక సమానత్వం మొదలైన అంశాలను పెంచుతుంది. వివిధ రకాల సామాజిక సమూహాలు విద్యను ఒక ప్రత్యేక స్థితిగా భావించి మరియు ప్రాథమిక విద్యను మానవ హక్కులుగా భావించి, దానిని అందరికి అందించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి. ఆ విధమైన భరోస కల్పించాలి. చాలాకాలం తరువాత, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన చాలాకాలం తరువాత, విద్యాహక్కు చట్టం (2009) అమలుచేయబడింది. భారతదేశంలోనే ఎందుకు ఇలా జరుగుతుంది. విద్యాహక్కు చట్టం 1 ఏప్రియల్ 2010 నుండి భారతదేశంలో అమలులోకిరావడం జరిగింది. ఈ విద్యా హక్కు చట్టం యొక్క ప్రాథమిక అంశాలను, ఈ పత్రంలో ఇవ్వబడిన లేదా మీరు ఎక్కడైనా తెలుసుకున్న అంశాలను ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి.

విద్యాహక్కు చట్టం (2009)కి సంబంధించిన ప్రాథమిక అంశాలు ఐదింటిని తెలియజేయగలరా!

1.

2.

3.

3.

4.

5.

### 12.3.4 సామాజిక న్యాయం

భారతదేశ రాజ్యాంగం యొక్క ముఖ్యమైన లక్ష్యం సామాజిక న్యాయాన్ని సాధించడం. సామాజిక న్యాయం గురించి రాజ్యాంగ ప్రవేశికలో చెప్పడం జరిగింది. ఈ విషయాన్ని నిర్ధారించడానికి, అమలు చేయడానికి భారతదేశంలో న్యాయస్థానాలు ఉన్నాయి. ప్రభుత్వాలు శాసనసభ చట్టాలను రూపొందించి వాటిని వివిధ రకాలైన సంక్షేమ కార్యక్రమాల ద్వారా సామాజికంగా వెనకబడిన వారియొక్క అభిరుచులకు అనుగుణంగా మరియు వారిని కాపాడుతూ సామాజిక న్యాయాన్ని చేరుకోవడానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. సామాజికంగా వెనకబడిన వర్గాలు, షెడ్యూల్ క్యాస్ట్ (SC), షెడ్యూల్ తెగలు (ST), ఇతర వెనుకబడిన వర్గాలు (OBC), మైనారిటీలు మొదలగువారు.

SC / ST/ OBC/ మైనారిటీల కోసం మీ రాష్ట్రంలో అమలు అవుతున్న రెండు విద్యా పథకాల గురించి మీరు చెప్పగలరా.

1.

2.

## 12.4 పాఠశాల మరియు సమాజ భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి తగిన (సంబంధం ఉన్న) ప్రతి యొక్క విధానం

పైన పేర్కొన్న వివరణలో నాలుగు విధానాలు ఉన్నాయని మీరు తెలుసుకున్నారు. మానవశక్తి వనరులు అవసరం, ధర – ప్రయోజనాలు, సమాజ డిమాండ్, మరియు సామాజిక న్యాయము, విద్య కొరకు డిమాండ్ మరియు వాటి నిర్వహణ కోరుతూ ముందుకు నెట్టడం జరిగింది.

- విద్యను మరియు శిక్షణను విస్తరించడం.
- ప్రభావవంతులుగా, సామర్థ్యవంతులుగా చేయడంవలన అది వారికి వ్యక్తిగతంగా కుటుంబానికి ఐచ్ఛిక (Optional) లాభాలను, ఎవరైతే వారి పిల్లలను శిక్షణకొరకు పాఠశాలకు మరియు సమాజానికి పంపిస్తున్నారో వారికి లభిస్తుంది. ఇది సమాజంలో చాలా ఎక్కువగా జరుగుతుంది.

నోట్స్

- సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలను తగ్గించడం మరియు పైవన్నీకూడా.
- ఒక మంచి మరియు బాధ్యత కలిగిన పౌరులుగా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావడం.
- మంచి విద్య యొక్క మరియు ప్రత్యేక స్థాయి కలిగిన విద్యను పటిష్టం చేయడానికి పాఠశాల మరియు సమాజం యొక్క భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడం చాలా ముఖ్యం.

## క్రింది సమస్యల గురించి ఎలా ఆలోచిస్తారు?

- బాలికలు పాఠశాలలకు హాజరు కావడంలేదు. దీనికి కారణం వారి తల్లిదండ్రులు వారికి పంపించడానికి నిరాకరిస్తున్నారు.
- పిల్లల అధిక డ్రాప్ – అవుట్ రేట్లు ఉన్నాయి.
- పాఠశాలలోని తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సంఘాలు లేదా తల్లి – ఉపాధ్యాయుల సంఘాలు పాఠశాల యొక్క పథకాల అభివృద్ధిలో చురుకుగా పాల్గొనడంలేదు.

పైన పేర్కొన్న అన్ని సమస్యలకు పరిష్కారం కావాలి. ఇందులో సంఘము మరియు పాఠశాల యొక్క భాగస్వామ్యము ముఖ్యంగా ఉండాలి.

పైన పేర్కొన్న 3 సమస్యల గురించి, పాఠశాల మరియు సమాజ భాగస్వామ్యాన్ని బలపరచడం కోసం మీరు ఏమైనా కొన్ని కొలమానాలను సూచించగలరా!

1. బాలికలు పాఠశాలలకు హాజరుకావడం లేదు (సూచనలు)
   - 
   - 
   - 
2. పిల్లల అధిక డ్రాప్ – అవుట్‌లు ఉన్నాయి (సూచనలు).
   - 
   - 
   - 
3. తల్లిదండ్రులు – ఉపాధ్యాయ సంఘములు లేదా తల్లి – ఉపాధ్యాయుల సంఘాల కోరుకునేవి (కోరుకుంటారు.) (సూచనలు)
   - 
   - 
   - 

## 12.5 పాఠశాల మరియు సమాజ భాగస్వామ్యం యొక్క నిర్వహణ మరియు వ్యవస్థాపన, మరియు భాగస్వామ్యాన్ని పటిష్టం చేసే క్రమము

ప్రతి ఒక్క పిల్లవానికి విద్యా హక్కు చట్టం 2009 (RTE – 2009) ప్రకారం చదువు అనేది, ఒక హక్కుగా ఇవ్వబడింది. ఈ చట్టంలో విభాగం 21 క్రింద ఒక నియమం, రాజ్యాంగం చేసింది, అదేమిటంటే, "పాఠశాల నిర్వహణ కమిటీల ఏర్పాటు" స్థానిక అధికారం చేత ఎన్నుకోబడిన వ్యక్తి, తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకుడు, ఎవరైతే వారి పిల్లలను పాఠశాలలో చేర్పిస్తారో వారు మరియు ఉపాధ్యాయులు పాఠశాల నిర్వహణ సంఘం ఈ క్రింది పనులను నిర్వహించ వలసి ఉంటుంది. అవి :

(ఎ) పాఠశాల పని విధానాన్ని పర్యవేక్షించడం.

(బి) పాఠశాల అభివృద్ధి కొరకు ప్రణాళికలను రూపొందించి సిఫారసు చేయడం.

(సి) ప్రభుత్వ, స్థానిక అధికారం, లేదా వేరే ఏ వనరుల నుండి ఐనా వచ్చిన నిధుల ఉపయోగాన్ని పర్యవేక్షించడం.

(డి) సూచించిన విధంగా ఇతర విధులను నిర్వర్తించడం.

RTE`2009 ఇది ఏవిధంగా చట్టపరమైన నియమంగా మారింది, పాఠశాల మరియు సమాజం భాగస్వామ్యాన్ని ఒక ప్రత్యేక అంశంగా చేసింది, మరియు పాఠశాల అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలను తయారు చేయడం, సిఫారసు చేయడం, నిర్ణయం తీసుకోవడం వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తుంది. పాఠశాల అభివృద్ధి విషయాలలో పాఠశాల పని విధానాన్ని పర్యవేక్షించే అధికారం పాఠశాల అభివృద్ధి సంఘానికి ఉంటుంది. అదే సమయంలో ఇది పాఠశాల మరియు సమాజం అనే రెండు ఏజెన్సీల మధ్య భాగస్వామ్యం, ఈ భాగస్వామ్యం చాలా ఆరోగ్యంగా, కోరదగినదిగా ఉండాలి, ఇందులో ఒకరి పనులలో ఒకరు తలదూర్చుతూ, పనుల పట్ల బాధ్యత లేకుండా ఏ ఒక్క ఏజెన్సీ కూడా ఉండరాదు.

ఉదాహరణకు ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజన పథకం, సమాజం చురుకైన పాత్రతో పాల్గొని, కార్యక్రమం సజావుగా సాగేలా చూసుకోవాలి. కొన్ని సందర్భాలలో తల్లిదండ్రులు – ఉపాధ్యాయ సంఘాలు లేదా తల్లి – ఉపాధ్యాయ సంఘాలు పాఠశాల కార్యక్రమాలను నిర్వహించడంలో, పాఠశాలలోని విద్యార్థుల హాజరును పర్యవేక్షించడంలో సహాయం చేస్తాయి. కానీ కొన్ని ప్రాంతాలలో ఒక పాఠశాల యొక్క అవసరములు, విధులకు సంబంధించిన బాధ్యత స్థానిక అధికారులు లేదా ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి తగిన అర్హతలు మరియు నియమ నిబంధనలకు సంబంధించినవి. ఇక్కడ స్థానిక అధికారుల లేదా ప్రభుత్వం యొక్క నియమ నిబంధనలు అమలులోకి వస్తాయి. పాఠశాల అభివృద్ధి కమిటి, పాఠశాలలో ఉన్న ఖాళీలను గుర్తించి అధికారులకు తెలియజేసి,

వారు చెప్పినట్లు చేయడం జరుగుతుంది. అలాచేయడం అవసరం. ఉపాధ్యాయ ఖాళీలను సంబంధించి పత్రిక ప్రకటన కూడా ఇస్తారు.

## 12.6 సారాంశం

ప్రస్తుత అధ్యాయంలో నిర్వహణ విధానాలు, మానవశక్తి వనరుల అవసరం, ధర – ప్రయోజనాలు, సమాజ డిమాండ్ మరియు సామాజిక న్యాయం అనే అంశాలు ప్రజలకు విద్య మరియు శిక్షణలు తీసుకువచ్చి విద్య మరియు శిక్షణ యొక్క అవసరాన్ని వారికి తెలియజేస్తున్నాయి. విద్య మరియు శిక్షణ కేవలం వ్యక్తిగతంగాను మాత్రమే కాదు సమాజం మరియు దేశం ఎక్కువ మొత్తంలో ప్రయోజనం పొందుతాయి. కానీ విద్యను, విద్యాసంస్థలను, పాఠశాలలను, కళాశాలలను, మరియు వృత్తిపరమైన కోర్సులను మరియు సంస్థలను విస్తరించడం అనేది, ప్రజల యొక్క సవ్యమైన జీవితానికి, ఉత్పత్తిని పెంచడానికి మంచి ప్రవర్తనను ఉపదేశించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి తోడ్పాటును ఇస్తుంది. అందువలన పాఠశాల మరియు సమాజం ఈ రెండు ఏజెన్సీల మధ్యలో బంధాన్ని పటిష్టం చేయడానికి, మరియు పాఠశాల అభివృద్ధి ప్రణాళికల కొరకు సమాజం నుండి సహకారం కోరుకోవడం చాలా అవసరం. పాఠశాల మరియు సమాజం యొక్క కార్యనిర్వాహక విధుల మధ్య భేదాలు తెలుసుకోవడం జరిగింది. ఇది వీటిమధ్యలో ఏదైనా సంఘర్షణ ఉన్నా దానిని దూరం చేయడానికి ఉపయోగపడింది. ఈ అంశాన్ని కూడా మనం నేర్చుకున్నాం.

## 12.7 సంప్రదింపు గ్రంథాలు


1. గార్గ్ వి.పి.(1989) విద్యయొక్క ఆర్థిక శాస్త్రం, మహానగర పుస్తక కొ.ప్రైవేట్.లిమిటెడ్., న్యూఢిల్లీ.
2. భారత ప్రభుత్వం, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ (2009), విద్యాహక్కు చట్టం (2009)
3. శుల్జ్, T.W. విద్యలో పెట్టుబడి, ఈక్విటి, సామర్థ్యం వివాదం, రాజకీయ ఆర్థిక వ్యవస్థ యొక్క జనరల్ 80, నెం.3 1972, P.22
4. యరొలెస్టర్.సి. (1972) విద్యా మరియు ఆర్థిక వ్యవస్థల సమానత్వం, ప్రజా ఆసక్తి, ఆర్థిక వ్యవస్థ మరియు విద్యాపాలసీ : రాంగ్ మెన్ ఇన్ అసోసియేషన్ విత్ డా ఒపెన్ యూనివర్శిటి, 1977, P.353.
5. భారత రాజ్యాంగం, రాజ్యాంగ ప్రవేశిక.
6. బ్లాగ్ మీర్క్, విద్య ఆర్థిక వ్యవస్థ పరిచయం, రీప్రింట్, హెగ్విన్.

## 12.8 అభ్యసన కృత్యాలు

1. పోయిన సంవత్సరం మీ పాఠశాల యొక్క తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల లేదా తల్లీ - ఉపాధ్యాయుల సంఘము యొక్క పని విధానం పై ఒక కేస్ స్టడీని సిద్ధం చేయండి.

2. పాఠశాల అభివృద్ధి ప్రణాళికపై ఈ క్రింది పాయింట్లను మనస్సులో పెట్టుకొని సంక్షిప్త గమనికను తయారు చేయండి.

   - మీ పాఠశాలలో భౌతిక సౌకర్యాల ఏర్పాటు.
   - పాఠశాల అభివృద్ధి ప్రణాళిక యొక్క ప్రగతిని పర్యవేక్షించడంలో పాఠశాల నిర్వహణ సంఘం యొక్క బాధ్యత మరియు పాత్ర

3. పాఠశాల అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి సమాజం లేదా పాఠశాల నిర్వాహక సంఘం యొక్క సహాయానికి సంబంధించిన కొన్ని వీడియో క్లిప్స్‌ను సేకరించండి.

*******